# ఇంకా మెయిలు నడుస్తూనేవుంది

వర్ణించడమంటూవస్తే, ఏది వర్ణించడమన్నా తెమల్దు. అందులోనూ రైలుబండీ అరలూ, తరగతులూ, వాటివాటి నడుమ పాయాలూ, ఇఱుకాటకాలు, మఱుకాటకాలు, ఎక్కేవాళ్ళ తరహాలు, దిగబడేవాళ్ళ విరహాలు ఇవన్నీ విడమర్చి విశదీకరిస్తూ వ్రాయడమంటూవస్తే, అష్టాదశపర్వాల భారతమంత పెద్ద పుస్తకం తయారు కాగలదని నానమ్మకం. అందులోనూ ఈ ప్రపంచంలో ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సు, సుపీరియారిటీ కాంప్లెక్సులకుమల్లే ప్రయాణీకుల భావోద్రేకాల్లో బయల్పడే ప్రదర్శనాల్లోని మూడో తరగతి కాంప్లెక్సు, రెండో తరగతి కాంప్లెక్సు, ఆ రెండు కాంప్లెక్సులకు సామాన్య రణరంగస్థలమైన " ఇంటర్ " తరగతి వొంట్రాంగాలూ ఇవన్నీ వర్ణించడమనేది బహుప్రయాస.

అసలు ఆ బండిలో విన్న యీసులు, కన్నచూపులు ఆదిలో ఏదైనా అప్పటికప్పుడు టెలివిజన్‌సమేతమైన రేడియో ప్రసారసామగ్రి నాలో వుండి వుంది, శాస్త్రరీత్యా సాధ్యమై యుంటే లోకానికి చూపించి వుండి వుందునేమో ! ఇప్పుడు ఆ మాటల్లో ఒక్కమాటా జ్ఞాపకంలేదు ఆ చూచినవాళ్ళెవళ్లో ?

అయితే, ప్రయాణం ప్రయాణం అస్తిని పట్టిపోయి, తిన్నతిండి రక్తంగామారి, శరీరానికి బలం ఇచ్చినట్లు, నాకువాతకు ఊతం ఇస్తూవుంది. మెయిలు చక్రాలు పట్టాల మీదుగా గావించిన చప్పుడే దీని కుపశ్రుతీ, వెనుక హంగునూ!

దిగువను ఆరు పరుపులు, ఎగువను ఆరు పరుపులుగల ఏకండీ 'ఇంటర్' పెట్టె. ఇరవైనలుగురు కూర్చొండేది కావచ్చు.

కాని అప్పటి కప్పుడే ఒక కానులో రెండు బెర్తులపైని పక్కలు పరపబడి రిజెర్వ్డుకు బాబులులాగున్నాయి. క్రింది రెండింటి మీద ఇరవైమంది కుడతా మడతామల్లే. మద్రాసుక్కు కూర్చున్నారు రెండోకానులో అటో రెండు బర్తులు. ఇటో రెండు బర్తులు వున్నదాంట్లో పై బర్తులునిండా సామాను. సామానుమధ్య జనం హిమాలయపు మంచు మన్ను కేటా యించలేనంతటి అయోమయంగా వున్నారు. మరి మాట్లాడ్డానికే వీల్లేదు. క్రిందనున్న నాలుగు బర్తుల్లోను జాగా చూచుకోవాలి ఎవడైనా కొత్తవ్యక్తి. ఏ గూడూరులోనైనా ఖర్మంచాలక ' ఇంటర్ ' టిక్కెట్ తీసికోవడమంటూ తటస్థిస్తే, అప్పుడు కూడా వొక్క చిక్కు లేకపోలేదు తలుపు తొయ్యడానికి వీల్లేకుండా కాళ్ళు తన్నిపెట్టుకు పడుకున్నారు కూలీలెవళ్లో. వాళ్ళను దిగుమంటే—" రైలు కూలీలం, మాకిదే పరిపాటి " అని జవాబు ఒక బర్తుమీద ఆరుగురు ఒకరిమీద వొకరు నొరిగి మరిగి కూరుచున్నారు. ఆ మధ్యను వొకడు హోల్డాల్ ఎప్పుడైనా విప్పుకు కింద్రైన ఒక కునుకు కోడికూత జాము కయినా పోదాం అని కొంగజపం చేస్తూ కూర్చున్నాడు, వాళ్ళను పరకాయిస్తూ. వీళ్ళను పరకాయిస్తూ. పరకాయించినకొద్దీ వానికి లోకంమీద, రైల్వే అధికారులమీదాకూడా ప్రచండకోపం ప్రబలిపోయింది. కాని మెయిలు వేగంగా పోతూవుంది. తాను దిగలేడు, ఇతరులను దిగిపొమ్మనలేడు, గొలుసు లాగితే తన ప్రయాణానికే మోసం.

చెప్పక విడిచిపెట్టినవి ఒక మూడు బెర్తులు వున్నాయి. నాకామాట జ్ఞాపకంవుంది. చదువరులు నాకు జ్ఞాపకం చేయ

ఆ బెత్తులుమీద, మూడింటిమీద మూడు రెళ్ళు ఆరుగురు మనుష్యులు జతలు జతలుగా కూర్చున్నారు.

ఒకదానిమీద ఒకిద్దరు మగవాళ్ళు కూర్చున్నారు. వారి మధ్యనో పచ్చటి టిఫిన్‌కారియర్ మెరిసిపోతూవుంది! గజిబిగింపులతో! రెండోదా? మీదనూ మగాళ్ళే, ఇద్దరు వారి మధ్య నేదో అట్టపెట్టె "గాజు సామాను పదిలం" అన్న ఎఱ్ఱ అక్షరాలతో నెత్తురు చిందుతూన్నట్టుంది. మూడో బెత్తమీద మూలగా దంపతు లిద్దరు కూర్చున్నారు వారి మధ్యను లేసు, పెద్దపెద్ద అల్లిక సూదులు! అవన్నీ ఒక సుతారపుబుట్టలో పైకి తొంగిచూస్తూ వింతగొల్పుతూవున్నాయి. ఆ గాడీలో కాస్తంత ఊపిరాడుతూవుంటే యీ ఆరుగురికే. వారు అలా నిమ్మకు నీరోసినట్టు, అంత నేర్పుగా ఆ పెద్ద గందరగోళపు పెట్టిలోపలా కూర్చోగలిగిందీ అందరికీ అదోవింత అనిపించక మానదు. దానికి కారణం వారిమౌనం కొంతని అనుకుంటాను. కొంత వారి వారి మధ్యనున్న సాధన సామగ్రి లక్షణాన్నిబట్టి అనుకుంటాను. కవినైనా ఒక్కొక్కప్పు డొక్కొక్కదానికి కారణం తెలుసుకోవడం అసాధ్యం!

గూడూరుదగ్గఱ గబుక్కున కూలీజనం దిగిపోయారు. వారు దిగీ దిగడంలో మూరెడు మూరెడు ఉక్కముక్కలు పెద్దమోపుగా కట్టుకు దిమ్మున గుమ్మంలో కూలబడేసి గమ్మున పైకెక్కాడు. "ఇదేనా మధ్యమం! ఇదేనా ఇంటర్! నేనీపొద్దు వింటర్ టిక్కెట్టు తీశాను! ఇదేనా ఇంటర్! మద్దిరకంవోళ్ళ బండి!" అంటూ, గార్డు—"అదే! అదే! ఎక్కు!" అని ఈలేశాలో ఎక్కేశాడు! రైలు కదిలింది! షాహుకారు

విగ్రహాల్లాగున్నా. నేనన్నా ఆడుగుర్ని తప్పిస్తే మరెవర్ని చోటడిగినా ప్రయోజనం లేదనిపించింది. షాహుకారుకు తన ఉక్కుముక్కలమూట అతికష్టంమీద పైకి నెట్టినాడుగాని తలువు పడలే ? గాలి రంయిమని వేస్తూవుంది!

మొదటోజతవంకకు చూచాడు. అందులో ఒకాయన రావరీవి అంతా ముఖాన్ని మెలియిస్తూ ఓమీసం మెలేశాడు. రెండోఆయన, ఆయనతో సంచారంచేసే మంత్రి సమాన సలహాదారు అనుకుంటాను. అతగాడు—"చూడమ్మా! ఇటు చూస్తున్నావుగాని, ఇది మడి టిఫిన్! మఱిన్నీ అసలు మేం సెకండ్ క్లాసు టిక్కట్లు తీసుకోవలసినవాళ్ళం. అక్కడ సమయానికి రిజర్వు చేయించుకోవడం పడక ఇది తీసికొని ఎక్కాం! ఈ కారియర్ మా మధ్యనుండి కదిపితిమా అంతా కరాబ్! నీవు ఎలాగో మఱో క్లాసులో చోటు చూసుకోవలసిందే గాని ఇక్కడ మాత్రం ప్రయోజనంలేదు. మరిన్నీ మేమేమో సుఖంగా నిద్రపోతామని అనుకునేవేమో ఈ వెధవ కంపార్టుమెంటులో మాకు విద్దురకూడానా ? కర్మంచాలక నేటికి ఇంటర్ తటస్థపడ్డది" అన్నాడు. రాజుగారు రెండోమీసం మేలేస్తున్నారు. షాహుకారు—"నాకర్మంకాలి మీరు చేసినపనే చేశాను. ఎటొచ్చీ మీకూ నాకూ తేడా నేను 'థర్డు' క్లాసు టిక్కట్ తీసికోదలచినవాణ్ణి ఈ వెధవ ఇంటర్ తీసికొని అందులోకన్న ఇందులో అష్టకష్టాలు అనుభవిస్తున్నా. డబ్బూపోయె, డాబూ లేదు" అంటూ రెండోబెర్తు జతవంక చూచేడు. దూరపు చూపులో కాసంత చనువు బెరయిస్తూ.

ఆ మగజంట ఇద్దరూ ఏకకంఠంగా—"ఈ మధ్యనున్నది గాజుసామాను. దీనిమీద అక్షరాలు కనబడ్డంలే నీకు ?

ఎర్రగా: 'గాజు - జాగ్రత్త" అని గదిమారు. "అసలీ టిక్కెట్టు దీనికోసమే తీశాం. దీనికి కాపలాగా ఇద్దరం ఇలా తెల్లవార్లూ కూర్చోవలసిందే. ఎవరికి వాళ్ళం కూర్చోకలిగితే, ఇది మాతో లేకపోతే, మాలో వొకళ్ళం విమానంమీద ఈవేళ అసలు మ్యాఢిల్లీ ఎగిరిపోవలసింది! ఇది మాయిద్దరి జాయింటు ఆస్తి అవడంవల్ల, ఎవని నొక్కనివల్ల ప్రమాదం వచ్చినా ఏకపక్షపు ప్రమాదమే అవుతుందని మేం ఇద్దరం ముందు దాన్ని ఇంటికిచేర్చి మరీ ఎవరి ఇతర వ్యాపారం వాళ్ళం చూచుకో ఏర్పాటు చేసుకున్నాం. ఇక్కడ నీకేం తావులేద" న్నారు వారు.

మరి మూడోబెర్త్తు ఐతకేసి చూడవల్లే కాకపోయింది! చెబితే నమ్మండి భార్యా భర్తలు ఇద్దరూ ఆ వారి మధ్యనవున్న బుట్ట బిల్లక్రిందకుత్రోసి పండుకున్నవారై, రెండోకంటికి ఏకమనిషిలా కనబడజొచ్చారు. అంతే మరేంలేదు. భార్యా ఎక్కడ క్రింద పడిపోతుందో బిల్ల వెడల్పు చాలక అని, ఆమె వాని మొలఎత్తుకు ముఖం పెడితే భర్త తనకాలి నొకదాన్ని ఆమెమీద పడేసి అదిమి వుంచాడు.

షాహుకారు—" వారు లేచి కూర్చున్నా, నన్ను కూర్చో నివ్వరు: కూర్చోనిచ్చినా కూర్చోలేను. వారి బుట్టలో ఏపామో వుందంటారు వారు" అని ఆశాహతుడై తన ఉక్కుముక్కల కట్టమీద తలెట్టుకు క్రిందనే తుక్కులోనే పడుకున్నాడు. అదో వాలుగా లోపలనుకున్నాడు—" లకారాలు ఎన్నిచేస్తే ప్రయోజనంవుంది? ఉక్కుముక్కల వ్యాపారపుగాణ్ణి. ఈకట్ట ఏపరుపు మీదన్నా పెట్టినా, పరుపుగనూ, పరుపు తరగనూ! ఇదే బాగుంది!" అంటూ ఒక్క కునుకుతీశాడు!

అంతలో తెల్లారింది. మడి టిఫిన్ కారియరూ బల్ల క్రిందకు పోయింది. గాజుసామానూ బల్లక్రిందకు పోయింది. భార్యాభర్తలిద్దరూ లేచి కూర్చుని ఆల్ఇండియా గైడ్‌లోని రైల్వేమ్యాపు ఒకరిముఖంమీద ముఖం ఒకళ్ళెట్టుకు చూచు కుంటూన్నారు—ఏ రైలుమారి ఏ రైలు ఎక్కాలో డెహ్రాఢూన్ చేరడానికి—అని.

షాహుకారు పలవరింపుచే లేచినట్టు, గబుక్కునలేస్తూ— "అమ్మగారూ! డెహ్రాఢూన్ ఎక్కడిదండీ? అక్కడిదాకా మీరిప్పుడు వెళ్ళడమేనా?" అని నిర్ఘాంతపోతూ కూర్చున్నాడు, మీటనొక్కితే లేచి కూర్చున్నట్టు.

రాజుగారు ఆయన సహచరుడు ఇద్దరూ క్రమంగా కల్యకృత్యాలు తీర్చుకుని, బల్లక్రింద కారియర్ పైనపెట్టుకొని, ఒక్కొక్కగిన్నె పైకితీసి ఖాళీచేసినారు. ముందుగా దైవ ప్రార్థనగా కళ్లుమూసి, తరువాత ఉదకప్రాశనగా ఒకబత్తాయి తొన నమలి, మూడో యంజీగా, చపాతీలు, వడలు, ఒబ్బట్లు, ఊరుబిండ్లు, విందారగించినట్టు ఆరగించారు షాహుకారుకు వారి తిండిచూస్తూవుంటే, రాత్రి బాగా పండి నిద్రించి ఉండకపోతే యంతతిండి తినలేరని యనిపించింది—"అలా రోజూ తింటే ఆర్యావర్తప్పంటి యంతా చాలదు వాకళ్ళకు" అన్నాడు ఘట్టిగా! రాజుగారు తమ కృత్రిమపు పళ్ళను వెంటనే కడిగేసుకుంటూ తిరిగి యమరించుకు "ఇది సమస్తం సొంతం। ఇంట్లో తయారీ! కల్తీలేని సరుకు" యని మంత్రితో చెబుతూ—"మా మడీ మీ మడీ కలిపే ఉమ్మడి, సందేహించకు ఆ పులిహోరకూడా కొట్టెయ్యి" యని హెచ్చరించాడు. మూడోబెర్తుమీద వాళ్ళ

కాదాకా గాని చలనం కలగనేలేదు. అందులో ఒకాయన వైష్ణవులు కాబోలు పులిహోరమాట వినడంతోనే చటక్కున లేని "చద్ది నేను తెచ్చాను రాజుగారూ ! చూడండి మా చద్ది కొంచెం రుచి!" యంటూ అందిచ్చాడు. రాజుగారు "గుళ్లో తయారైతే అభ్యంతరంలేదు" అంటూ పుచ్చుకున్నారు.

అందుమీద రాజుగారు ఆ వైష్ణవపాయనను ప్రశ్నించారు "మీరేదో గాజుసామాను యన్నారే యదెట్టిది" అని. వైష్ణవ పాయన "అది గ్లాస్ కాఫీఫిల్టర్ ! స్పెన్సరీలో కొన్నాను. మనం వేసిన పొడుంలోని సెంట్ పెర్సెంట్. ఎస్సెన్సు యంతా క్రిందకు దిగే సాధన" అన్నాడు. "ఏది ?" యని ఆవల దంపతులు యడిగేసరికి, ఆయన స్నేహితుడు అట్టపెట్టెలోని యదంతా తీసి సావకాశంగా చూపేడు. వండర్ ఫుల్," ఆవైష్ణవ పాయన ఏదో కధగా చెప్పేడు "అడుగున వాటర్ పైకి బోయిల్ అయి ఆవిరిరూపంగా ఎక్కి యక్కడ తిరిగి మేఘమై వేడి వానగా కురిపి యీ పొడుంమీద పడితే యదంతా కషాయమై క్రిందకు దిగ్గా. ఇలా ఇలా వంచితే బొత్తగుండా బడుతుంది" యని ఆ డెహ్రాడూన్ వెళ్ళే ఆయన "పడకపోతే ?" అన్నాడు షావుకారు తనకట్టలోని ఒక్క ఉక్కుముక్క పైకితీసి "పడక పోతే ఈలాంటి ఉక్కుముక్క పెట్టి ఈవలనుంచి పొడవాలి !" అన్నాడు బొంగురుగా, బండంతా ఘల్లున నవ్వింది.

ఆ నవ్వు వ్యవధిలో వైష్ణవాయన పెళ్ళికొడుకులా జరీ కండువా అదీ గ్లాసో లాల్చీమీద సవరించుకుని. గూడకట్టు సవ రించుకుని తిరిగి కూర్చున్నాడు స్త్రీ వ్యక్తి మగనితో "మనం డెహ్రాడూన్ చేరాక యలాంటి ఫిల్టర్ కొనుక్కోవాలండీ !"